# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :63 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: ఆదివారం 28-04-2024 | పేజీలు:4 వెల: 2.00


## బీఆర్ఎస్ నాయకులు వలసల బాట

హైదరాబాద్,పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పలు నియోజకవర్గాల్లో కీలక నేతలు జెండాలు మారుస్తున్నారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు వలసల బాట పడుతున్నారు. ఇప్పటికే చాలా మంది కీలక నేతలు హస్తం గూటికి చేరుకోగా మరి కొందరు కాషాయ కండువా కప్పుకున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేతలు కళ్లెం సురేందర్ రెడ్డి, కళ్లెం మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ఈ రోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అదే విధంగా నిజామాబాద్ మాజీ ఎంపీ రాంగోపాల్ రెడ్డి కుమారుడు ముదిగంటి వెంకట్ శ్రీనివాస్ రెడ్డి కూడా బీజేపీలో చేరారు. కిషన్ రెడ్డి ఆ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిజామాబాద్ లో బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు శ్రీనివాస్ రెడ్డి చేయూత నందించనున్నారు.రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి అధిష్టానం దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాబోవు అసెంబ్లీ ఎన్నికలపై

# గులాంగిరీని అంతం చేసి....

# తెలంగాణను తెచ్చిపెట్టింది గులాబీ జెండానే



సిద్దిపేట: ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు (హరీశ్‌రావు) అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్ధబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచివేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించాం. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు.23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించాయి. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి అని. ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని గుర్తించబడింది.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చి. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఇప్పుడు మరోసారి ప్రజలకోసం ప్రజా ఉద్యమం బీఆర్ఎస్ సంసిద్ధమైందని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

**నాకు పదవులు ముఖ్యం కాదు..**

బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిద్దిపేటలో పార్టీ ప్రారంభోత్సవ గులాబీ జెండాను హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. మన పథకాలను బీజేపీ కాపీ కొట్టిందని. అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శంగా ఉంటే.. తిట్లలో రేవంత్ రెడ్డి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. నాడు ఓటుకు నోటు, నేడు దేవుళ్లపై ఒట్లు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు వచ్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం.

# 6 గ్యారెంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటా

కరీంనగర్ :ఆరు గ్యారెంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటానని కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సభలు చేశారు. శనివారం కరీంనగర్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ%ౌ% 6 గ్యారెంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు డ్రామాలాడుతూ మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు. వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. గ్యారెంటీలు అమలు చేసినట్లు పచ్చి అబద్ధాలాడుతున్నారని, మీకు సవాల్ చేస్తున్నా.. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే తాను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా.. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమేనన్నారు.నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. కల్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇచ్చినట్లు, విద్యార్థినిలకు స్కూటీలు అందించినట్లు, రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15000 ఇచ్చినట్లు, ఇల్లు లేని వారికి స్థలం అందించడంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినట్లు, ఆసరా పింఛన్లను 4 వేలకు పెంచినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటానన్నారు. దమ్ముంటే ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు తన సవాల్ ను స్వీకరించి అమరవీరుల



స్థూపం వద్ద కాని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద కాని డేట్, టైం ఫిక్స్ చేసి చెప్తే చర్చకు వస్తానన్నారు.దేశంలోని అన్ని మతాలు, వర్గాలను సమానంగా చూడాలన్నదే బీజేపీ విధానమని, కానీ బీజేపీ ఏది మాట్లాడినా మతతత్వమని ముద్రవేసే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇతర మతస్తుల ముందు హిందూ మతాన్ని హేళన చేసేలా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఓట్ల కోసం సనాతన ధర్మాన్ని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కించపరుస్తారా.. అసలు వీళ్లు హిందువులేనా అని అనుమానం వస్తుందన్నారు. మాట్లాడితే అయోధ్య అక్షింతలను కించపరుస్తున్నారు.. అసలు రాముడంటే ఎందుకంత కసి, రాముల వారి అక్షింతలను, ప్రసాదాన్ని కూడా కించపరుస్తున్నారన్నారు. ఒకాయన రేషన్ బియ్యం అంటారు.. నిన్న కేసీఆర్ అక్షింతలు పంచితే తీర్థ ప్రసాదాలు పంచితే కడుపు నిండుతదా అని మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

# నేను రాజకీయాల్లోకి రావాలని దేశమంతా కోరుకుంటోంది..

న్యూఢిల్లీ,కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ (ప్రియాంక గాంధీ) భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా (రాబర్ట్ వాద్రా) కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని దేశమంతా కోరుకుంటోందని.కాగా, రాబర్ట్ వాద్రా ఉత్తరప్రదేశ్‌లోని అమేథి (అమేథి) స్థానం నుంచి పోటీ చేస్తారంటూ గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అక్కడ ఇటీవలే వాద్రా పోస్టర్లు కూడా వెలిశాయి.

'అమేథి ప్రజలు ఈసారి రాబర్ట్ వాద్రాను కోరుకుంటున్నారు' అంటూ స్థానికంగా ఉన్న పార్టీ కార్యాలయానికి సమీపంలో పోస్టర్లు కనిపించడం చర్చకు దారి తీసింది. దీంతో అమేథిలో వాద్రా పోటీ ఖాయమని అంతా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తన రాజకీయ రంగ ప్రవేశంపై రాబర్ట్ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని దేశమంతా కోరుకుంటోందని. ఈ మేరకు వివిధ ప్రాంతాల నుంచి తనకు విజ్ఞప్తులు కూడా అందుతున్నాయని.ఇదే సమయంలో అమేథి సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇరానీ తన హామీలను నెరవేర్చలేదని. 'ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీని వదిలించుకోవాలని చూస్తున్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేస్తున్న కృషిని దేశ ప్రజలు గుర్తించారు. అందుకే ప్రజలంతా గాంధీ కుటుంబంతోనే ఉన్నారు. అమేథి నియోజకవర్గ ప్రజలతో నాకు 1999 నుంచి అనుబంధం ఉంది. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ నేను ఇక్కడ ప్రచారం చేస్తున్నాను. గత సార్వత్రిక ఎన్నికల్లో అక్కడి నుంచి గెలిచి లోక్‌సభలో అడుగుపెట్టిన బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ అమేథి



ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు' అని రాబర్ట్ వాద్రా పేర్కొన్నారు.ఉత్తరప్రదేశ్‌లోని అమేథి, రాయ్‌బరేలీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరు పోటీ చేస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోన్న సంగతి తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల గురించి మీడియా రాబర్ట్ వాద్రాను ప్రశ్నించారు.మరోవైపు అమేథి నుంచి రాహుల్ గాంధీ, రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేస్తారని జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఉత్కంఠకు మరో నాలుగైదు రోజుల్లో తెరపడే అవకాశం ఉంది. ఈ స్థానాలకు కాంగ్రెస్ అధిష్టానం ఏప్రిల్ 30వ తేదీ తర్వాత అధికారికంగా ప్రకటిం చింది అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇక రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ ఏప్రిల్ 26వ తేదీన పోలింగ్ జరిగింది.

# ప్రజల తరపున మాట్లాడుతాం..కొట్లాడతాం..



హైదరాబాద్ : బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంట పట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ జండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ.. తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలన్నారు. విజయాలకు పొంగిపోమని, అపజయాలకు కృంగిపోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామన్నారు.రాష్ట్రంలో దురదృష్టవశాత్తూ 2023 ఎన్నికల్లో ఓటమి పాలయ్యామని, మళ్ళీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని తమ ఉద్యమ నేత, కేసీఆర్ పార్టీని జలదృష్యంలో ఏర్పాటు చేసారన్నారు. ఎన్నో పోరాటాలతో లక్ష్యంతో తెలంగాణ సిద్ధించింద న్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేశారన్నారు. కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని చూసారని తెలిపారు.

**కేసీఆర్ పై తెలంగాణ ప్రజలకు మమకారం ఎక్కువ**

కేసీఆర్ నాయకత్వంలోనే 2014లో అధికారం చేపట్టి సమస్యల పరిష్కారం కోసం పార్టీ, ప్రభుత్వం రెండు పని చేశాయన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రంలో మహారాష్ట్రలో కూడా పార్టీ విస్తరించిందని తెలిపారు. కానీ దురదృష్టవశాత్తూ 2023 ఎన్నికల్లో ఓటమి పాలయ్యామన్నారు. కానీ కేసీఆర్ మీద నమ్మకం ఉంది కేసీఆర్ ను తెలంగాణ కోరుకుంటుందన్నారు. ఎవరెన్ని కించపర్చినా తాము కుంగిపోమన్నారు. 24 ఏళ్ళలో తమకు ఇచ్చిన గౌరవం అభిమానానికి ధన్యవాదాలన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు.

**జయశంకర్ సారూ మాటలే స్ఫూర్తిగా..**

"తెలంగాణ కంటూ ఒక గొంతు ఉండడం అవసరం తెలంగాణ కంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ టీఆర్ఎస్ తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష" అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి, తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాది మంది తెలంగాణ అమర వీరులకు పేరుపేరునా ధన్యవాదాలన్నారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామన్నారు. కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పునరంకితం అవుతామన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో నోటా గెలిస్తే.. ఈసీకి సుప్రీం నోటీసులు



హైదరాబాద్,ఎన్నికలు ఏదైనా.. బరిలో ఉన్న అభ్యర్థులు ఎవరూ నచ్చని వేళ.. ఓటరు తన ఓటును ఎవరికి వేయకూడదన్న నిర్ణయాన్ని నోటా ద్వారా తెలియజేసే అవకాశాన్ని ఇవ్వటం తెలిసిందే. తాజాగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల వేళలో.. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంలో ఆసక్తికర ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఒకటి దాఖలైంది. దీని సారాంశం ఏమంటే.. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరికంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఏం చేయాలి? ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి? విజేతగా ఎవరిని నిలపాలి? అలాంటివేళ.. ఈసీ చర్యలేంటి? లాంటి ప్రశ్నలకు సమాధానాలు కోరుతూ సుప్రీంలో పిటిషన్ దాఖలైంది./ఈ ప్రశ్నల్లో లాజిక్ ఉండటంతో పాటు.. నోటా గెలిస్తే తదుపరి చర్యలు ఏమిటన్న దానిపై నెలకొన్న సందేహాలకు సమాధానాలు అవసరమంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఎన్నికల్లో నోటా గెలిస్తే పోటీలో ఉన్న అభ్యర్థులందరూ ఐదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిర్ణయం తీసుకోవటంతో పాటు.. సదరు నియోజకవర్గ ఫలితాన్ని రద్దు చేసి కొత్తగా పోలింగ్ నిర్వహించాలని కోరుతూ రచయిత.. వ్యక్తిత్వ వికాసం.. కెరీర్ గైడెన్స్ మీద పుస్తకాలు రాసే శివ్ ఖేడా తన పిటిషన్ ను సుప్రీంలో దాఖలు చేశారు. ఆయన పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. ఆయన లేవనెత్తిన అంశాలపై వివరణ కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. పిల్ ద్వారా లేవనెత్తిన అంశాలపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్.. జస్టిస్ జేబీ పార్దీవాలా.. జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనం అంగీకరించింది.నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన అభ్యర్థులు.. తర్వాతి ఐదేళ్ల పాటు నిర్వహించే ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్న కీలక అంశాన్ని ఆయన తెర మీదకు తీసుకొచ్చారు. అంతేకాదు.. నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రచారం చేయాలన్న డిమాండ్ తో పాటు.. ఈ అంశాలకు తగిన నిబంధనల్ని రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ పిటిషన్ వేళ.. అసలు నోటా ఎంట్రీ అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. 2013లో పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ సంస్థ వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై వెలువరించిన తీర్పుతోనే నోటా ఎన్నికల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ నచ్చనప్పుడు నోటా మీటను నొక్కటం ద్వారా.. బరిలో ఉన్న అభ్యర్థులపై తనకున్న అసంతృప్తిని ఓటరు వ్యక్తం చేయొచ్చు. అయితే.. మిగిలిన అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే.. ఆ తర్వాత ఎక్కువ ఓట్లు వచ్చిన వ్యక్తిని విజయం సాధించినట్లుగా నిర్ణయిస్తారు. అయితే.. ఈ నిర్ణయం సరికాదన్నది పిటిషన్ వాదన. మరి.. దీనిపై ఈసీ ఏమని చెబుతుందో చూడాలి.

## పాఠశాల బస్సు బోల్తా.. 15 మంది చిన్నారులకు గాయాలు

రాంచీ: జార్ఖండ్ రాజధాని రాంచీ (రాంచీ)లో పాఠశాల బస్సు (స్కూల్ బస్సు) ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో సుమారు 15 మంది చిన్నారులు గాయపడ్డారు. రాంచీలోని సదర్ సబ్ డివిజన్‌లోని మందార్ సీడీ బ్లాక్ (మందార్ సీడీ బ్లాక్)లో శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు

# లోకేశ్ హైలెట్ కావట్లేదేంటి? తెర వెనుకేం జరిగింది?

అమరావతి,ఏపీ ఎన్నికల్లో ఒక ఆసక్తికర సన్నివేశం సోషల్ మీడియాలోనూ చర్చ జరగటం లేదు. ఆ మాటకు వస్తే అధికార వైసీపీ కూడా గుర్తించలేదని చెప్పాలి. కేవలం తెలుగుదేశం పార్టీ నేతల మధ్య మాత్రమే చర్చ జరుగుతోంది. పార్టీలో సెకండ్ ప్లేస్ లో ఉండే నారా లోకేశ్ అలియాస్ చినబాబు ఈ మధ్యన బొత్తిగా హైలెట్ కాకపోవటం.. అయ్యగారి హాట్ ప్రసంగాలు మీడియాలోనూ పెద్దగా కవర్ కాకపోవటం తరచూ చర్చ జరుగుతోంది. సుదీర్ఘ పాదయాత్ర వేళలో.. లోకేశ్ ను హైలెట్ చేసేందుకు ప్రయత్నాలు జరగటం.. దానికి వచ్చిన స్పందన అంతంత మాత్రంగా ఉండటం తెలిసిందే.తాజాగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు నారా లోకేశ్ రాజకీయ భవితకు ప్రశ్నగా మారతాయని చెప్పక తప్పదు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిన ఆయన.. ఈసారి అక్కడి నుంచే బరిలోకి దిగటం తెలిసిందే. ఈ మొత్తం ఎన్నికల ఎపిసోడ్ లో నామినేషన్ పత్రాన్ని తండ్రి కం పార్టీ అధినేత నుంచి తీసుకునేటప్పుడు ఫోటోలతో మీడియాలో హైలెట్ అయ్యారే తప్పించి.. మిగిలిన రోజుల్లో పెద్దగా కనిపించని పరిస్థితి.ఎందుకిలా? అసలేమైంది? అన్న విషయాల్లోకి వెళితే.. ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. పాదయాత్ర సందర్భంగా లోకేశ్ నోటి నుంచి వచ్చిన మాటల మంటలు పవన్ కల్యాణ్ కు ఇబ్బందికరంగా మారాయని చెబుతున్నారు. అంతేకాదు.. చినబాబు పుణ్యమా అని.. కూటమి ఏర్పాటు సైతం ఆలస్యమైందని.. లోకేశ్ మాట్లాడే మాటలు ఇబ్బందికరంగా ఉన్నాయన్న అంశాన్ని చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నారని చెబుతున్నారు. అవసరం లేని మాటలు రావటం.. ఆయన వ్యాఖ్యలు కొన్ని.. అధికార పార్టీకి అవకాశాన్ని కలుగజేసేలా ఉన్నాయన్న చర్చ నేపథ్యంలో.. ఆయన్ను మంగళగిరికి పరిమితం కావాలన్న విషయాన్ని చంద్రబాబు క్లియర్ గా చెప్పినట్లుగా చెబుతున్నారు.ఈసారి ఎన్నికల ఫలితాలు ఏ మాత్రం తేడా కొట్టినా లోకేశ్ రాజకీయ భవిష్యత్తుకు పెను ప్రమాదంగా మారుతుందన్న విషయం తెలిసిందే. అందుకే.. రాష్ట్ర స్థాయి అంశాల జోలికి వెళ్లకుండా.. బుద్ధిగా మంగళగిరికే పరిమితం కావాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత మిగిలిన సంగతులు చూసుకోవచ్చన్న వ్యూహంతోనే ఆయన కామ్ గా ఉంటున్నట్లుగా చెబుతున్నారు. చివరకు టీడీపీ అనుకూల మీడియాలోనూ చినబాబును అవసరానికి మించి హైలెట్ చేయకూడదన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు



చెబుతున్నారు. అతి ప్రచారంతో లేని సమస్యలు ఎదురవుతాయని.. అండర్ డాగ్ మాదిరి ఉంటేనే బెటర్ అన్న ఉద్దేశంతోనే లోకేశ్ ను హైలెట్ చేయటం లేదంటున్నారు. ఇంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న వేళ.. లోకేశ్ ఎన్నికల ఫలితం ఏ రీతిలో ఉంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఉత్తర కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..ఇద్దరు ఉగ్రవాదలు హతం

బారాముల్లా,ఉత్తర కాశ్మీర్ లో ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తర కాశ్మీర్ లోని బారాముల్లా జిల్లాలోని నౌపోరా సోపోర్ ప్రాంతంలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఎన్ కౌంటర్ జరిగిన నేపథ్యంలో అక్కడ ప్రవేశ మరియు నిష్క్రమణ పాయింట్లను మూసివేశారు. అదేవిధంగా మొబైల్ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శక్తివంతమైన లైట్లను ఏర్పాటు చేయడంతో ఉగ్రవాదులు పారిపోకుండా నిరోధించేందుకు దోహదపడ్డాయి. ఎన్ కౌంటర్ కు సంబంధించి సీనియర్ పోలీస్ అధికారి స్పందిస్తూ.. నౌపోరా సోపోర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని, వారి గుర్తింపు ఇంకా వెల్లడికాలేదని ఆయన తెలిపారు. అయితే, ఎన్ కౌంటర్ ఇంకా కొనసాగుతోంది. గురువారం సాయంత్రం పెద్ద ఎత్తున ఎదురుకాల్పులు జరిగాయి. దీంతో ముగ్గురు వ్యక్తులు.. ఇద్దరు సైనికులు, ఒక పౌరుడు గాయపడ్డారు.

## సంపాదకీయం

ఆదివారం 28-04-2024

# ఎన్నికల వేళ రిజర్వేషన్ల రచ్చ !

బిజెపి 400 సీట్లు లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. మళ్లీ తమదే అధికారమని చెబుతోంది. ఖచ్చితంగా 400 సీట్లతో మోడీ మూడోసారి అధికారం చేపడతారని అమిత్ షా మొదలు అంతా గట్టిగా చెబుతున్నారు. ఇంతగట్టిగా ఎలా చెబుతారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇవిఎంల ట్యాంపరింగ్ జరక్కుంటే మోడీ అధికారంలోకి రావడం కల్ల అని కాంగ్రెస్ నేత ప్రియాంకా వాద్రా అన్నారు. ఇవిఎంల ట్యాంపరింగ్‌లపై వారికి నమ్మకం ఉంది కనుకనే 400 గురించి గట్టిగా మాట్లాడుతున్నారని ప్రియాంక పలు సందర్భాల్లో ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో 400 సీట్లతో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పోతాయని కాంగ్రెస్ ఆరోపణలకు దిగింది. ఇప్పుడీ అంశం బాగా చర్చ జరుగుతోంది. బిజెపి అధికారంలోకి వస్తే నిజంగానే రిజర్వేషన్లు పోతాయా అన్నది దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఢిల్లీ నుంచి గల్లీ దాకా.. రిజర్వేషన్ల రద్దుపై విపరీతమైన చర్చకు కాంగ్రెస్ కారణమయ్యింది. దీనికి విరుగుడుగా బిజెపి కూడా ఎదురుదాడికి దిగింది. రిజర్వేషన్లకు రిజర్వేషన్లతోనే సమాధానం చెప్పాలని చూస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో సైతంఈ అంశం.. ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణమవుతోంది. బీసీలకు తగ్గించి.. మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ ఇటీవల ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్ మొదలు.. తాజాగా అమిత్ షా వరకు బీజేపీ అగ్రనేతలు చేసిన వ్యాఖ్యలు దుమారానికి కారణమవుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలను ప్రయోగశాలగా చేసుకుందన్న బీజేపీనేతల వ్యాఖ్యలు మరింత అగ్గిరాజేసింది. వరుసగా బీజేపీ కీలకనేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. ఏపీలో ఎన్డీఏ కూటమికి ఇబ్బందికరంగా మారినట్టు తెలుస్తోంది. తాజాగా, ఏపీ ఎన్నికల ప్రచారసభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీంతో, తాము ఆల్‌టైమ్ సెక్యులర్ అని చెప్పుకొంటున్న వైసీపీ.. ఈ అంశంలో కూటమిని టార్గెట్‌చేస్తోంది. ఈ అంశంలో.. మోదీ టార్గెట్‌గా విమర్శలు ఎక్కుపెడుతోన్న కాంగ్రెస్.. బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని చెబుతోంది. మోదీది పదేండ్ల మోసం వందేళ్ల విధ్వంసం అంటూ.. బీజేపీ నయవంచన పేరిట హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్ విడుదల చేసింది. రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. అదే బీజేపీ విధానమనీ..దానికోసమే 400 సీట్లు కావాలని అంటోందనీ ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని రేవంత్ రెడ్డి అన్నారు. పరిస్థితి చూస్తుంటే మైనార్టీ రిజర్వేషన్ల అంశం.. ఎన్నికల ఎజెండాగా మారుతున్నట్టు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా,రద్దు కావాలా అనే దానికి..ఈ ఎన్నికలు రెఫరెండం..అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు ప్రచారం లో దూసుకుపోతున్నాయి. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి హెచ్చరిక చేశారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ఈ రిజర్వేషన్ల అంశం చిచ్చు రేపేలా ఉంది. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. జన్‌ధన్ ఖాతాల్లో నల్లధనం పడలేదని, కొందరు కార్పోరేట్లకు తలొగ్గి మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ రాహుల్ మొదలుకుని అంతా గట్టిగానే ఎదురుదాడి చేస్తున్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు..హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ విమర్శలకు పదను పెట్టారు. ఇంతకాలం ఏకపక్షంగా అంతా మోడీదే హవా అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ఎదురుదాడి బాగా పనిచేస్తోంది. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇదే సమయంలో సంకల్ప్ పత్ర' పేరిట ప్రధాని మోడీ విడుదల చేసిన బిజెపి 2024- ఎన్నికల మేనిఫెస్టో మరో మోసపు పత్రం అని విమర్శలకు పదును చెప్పింది. రెండు తడవలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొడతామంటున్న పార్టీ అబద్ధపు ప్రచారంతో, వాగాడంబరంతో ఎన్నికల ప్రణాళిక రచించి ప్రజలను నమ్మమనడం బిజెపికే చెల్లిందన్న విమర్శలు ఏపందుకున్నాయి. ఈ పదేళ్లలో చేయలేనిది వచ్చే ఐదేళ్లలో చేస్తామంటే ఎలా నమ్ముతామని కాంగ్రెస్ కూటమి గట్టిగానే వాదిస్తోంది. మొత్తంగా ఎన్నికల సమరంలో రిజర్వేషన్ల చిచ్చు ఎవరి కొంప ముంచుతుందన్నది ఫలితాల తరవాత తేలనుంది.

# వడగాడ్పులు తీవ్రం...

గూడూరు/మల్హర్‌రావు:భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎండలు మండుతుండటంతో బయట అడుగు పెట్టలేక పోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే మాడిపోతున్నారు. రాష్ట్రంలో ఏప్రిల్ మాసంలోనే ఎండ తీవ్రత 45 డిగ్రీలకు పైగా నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మరోవైపు వడగాల్పులు, ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఉపాధి పని ప్రదేశాల్లో కనీస వసతుల్లేక కూలీలు బేజారవుతున్నారు. వడదెబ్బకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండంలోని ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ, గంగారం మండలాల్లో ఎండకు తట్టుకోలేక ఉదయం ఐదు గంటలకే ఏమైనా పనులు ఉంటే చేసుకుని వస్తున్నారు. 11 గంటల వరకు ఇండ్లకు చేరుతున్నారు. మళ్లీ సాయంకాలం తర్వాత బయటకు వెళ్తున్నారు. ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండవేడిని తట్టుకోలేక ఇండ్లల్లో ఉక్కపోతకు ఉండలేక.. గ్రామాల్లో చెట్లను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించింది. తీగలవేణి, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు ఎండదెబ్బ నివారణకు పలు సూచనలు అందిస్తోంది.

### ఉపాధి ప్రదేశాల్లో కనిపించని వసతులు

భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా, 8,736 జాబ్ కార్డులు.. 20,701 నమోదు చేసుకోగా.. 2,982 మంది పనులకు హాజరవుతున్నారు. ఉపాధి హామీలో పనిచేసే కూలీలు ఎండలకు అలసిపోతే కాసేపు సేద తీరేందుకు, భోజన సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం గతంలో టెంట్‌లను సరఫరా చేసింది. వాటిని ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేసే ప్రాంతాల్లో నీడ కోసం వేసేవారు. అయితే గత ప్రభుత్వం 2020 మార్చి 20న ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి 2021 ఆగస్టులో మళ్లీ విధుల్లోకి తీసుకుంది. కానీ, గతంలో వారికి అందజేసిన టెంట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. సంబంధించిన అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడంతో ఉపాధి పని ప్రదేశాల్లో కూలీలు నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, పనిచేసే చోట కూలీలు గాయపడితే వారికి ప్రథమ చికిత్స సంధించేలా మెడికల్ కిట్లు సైతం అందించారు. 2016 వరకు వీటిని అందించిన ప్రభుత్వం ఆ తరువాత విస్మరించింది. తాగునీటి సదుపాయం కూడా లేక కూలీలే ఇండ్ల నుంచి తీసుకెళ్తున్నారు.

### పత్తాలేని పరికరాలు..

ఉపాధి పనులకు హాజరయ్యే కూలీలకు అవసరమైన పరికరాలను గతంలో ప్రభుత్వమే సరఫరా చేసేది. గడ్డపారలు, పారలు, ఇనుప తట్టలు, చెట్లను నరికివేసేందుకు గొడ్డళ్లు, కొడవళ్లు అందించేది. క్రమంగా వాటి సరఫరా సైతం నిలిపివేసింది. దీంతో కూలీలు వాటిని సొంతగా కొనుగోలు చేసి తెచ్చుకోవాల్సిన దుస్థితి. తాగునీటి కోసం కూలీలకు గతంలో రూ.5 చెల్లించేవారు. అలాగే ఏప్రిల్, మే నెలల్లో ఎండల్లో పనిచేసే కూలీలకు 20 శాతం అదనపు వేసవి భత్యం చెల్లించేవారు. కేంద్రం కూలీలకు అందాల్సిన ఈ రెండు ప్రయోజనాలను నిలిపివేసింది. పరికరాల మాట అటుంచితే కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకపోవడంతో పనులకు హాజరయ్యేవారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది.



### ఎండ తీవ్రత తట్టుకోలేకపోతున్నా

భూసాని శంకర్, పండ్ల వ్యాపారి, మహబూబాబాద్

ఎండ తీవ్రత తట్టుకోలేకపోతున్నాం. పొట్టకూటికోసం ఎండను కూడా లెక్క చేయకుండా పండ్ల వ్యాపారం చేస్తున్నాం. పండ్లు సాయంకాలానికే పాడవుతున్నాయి. వేడి తీవ్రత వల్ల ప్రజలు సాయంకాలమే సంతకు వస్తున్నారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతలో ఉండాలంటే వడగాల్పులకు తట్టుకోలేకపోతున్నాం.

### ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

యమున, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, అయోధ్యపురం, మహబూబాబాద్

ఏప్రిల్, మేలో తీవ్ర ఎండలు ఉంటాయి. ప్రజలు జాగ్రత్తలు వహించాలి. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు. ఉదయం నుంచి 10 గంటలలోపే బయట పనులు చూసుకుని రావాలి. మళ్లీ ఏమైనా పనులుంటే సాయంకాలం చేసుకోవాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తలపాగ ధరించాలి. వీలైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట తీసుకెళ్లాలి. ఎండ దెబ్బకు గురైనట్లయితే వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించాలి

### కనీస సౌకర్యాలు లేవు

పోచంపల్లి ఐలక్క, ఉపాధి కూలీ (మల్హర్‌రావు మండలం)

పని ప్రదేశంలో నీళ్లు, నీడ, మెడికల్ కిట్లు తదితర సౌకర్యాలు అధికారులు కల్పించడం లేదు. అసలే ఎండలు మండుతున్నాయి. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎండకు తట్టుకోలేకపోతున్నాం. చాలా మంది పనికి రావడానికి ముందుకు రావడం లేదు.

### ఉపాధి హామీపై నిర్లక్ష్యం

అక్కల బాపుయాదవ్, ప్రజాసంఘాల నాయకుడు, మల్హర్‌రావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టం అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కూలీలకు వేసవి భత్యం, పరికరాలు అందించడం, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యాయి. నిబంధనల పేరిట కూలీలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు. రెండు మూడు వారాలుగా కూలీల వేతనాలు అందడం లేదు. రోజుకు కనీసం కూలి రూ.400 ఇవ్వాలి.

# చెరువులను కాపాడుకుందాం...



హైదరాబాద్,'నీరు సమస్త ప్రకృతికి చోదక శక్తి' అనే నానుడి అందరికి తెలిసే ఉంటుంది. అంత ప్రాధాన్యత కలది నీరు. రాష్ట్రంలో చెరువులు, జలశాలల పరిరక్షణపై మరోసారి ఉన్నతన్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా భూఆక్రమణలను అడ్డుకోవడంతోపాటు ఇతర అవసరాలు తీరేలా వ్యవస్తీకృత మార్పులు అవసరమని వ్యాఖ్యానించింది. హైదరాబాద్ నగర శివారుల్లోని జల్పల్లి, ఉమ్‌డాసాగర్‌తో పాటు ఇతర చెరువుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. మెట్రో ప్రాజెక్టు రావడం, భూముల ధరలు పెరగడంతో చెరువులపై దురాక్రమణ దారుల కన్నుపడిందనీ, వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనంటూ కర్తవ్యభోధ చేసింది. నీటి వనరుల ఆక్రమణ సామాజిక దురాచారమంటూ వ్యాఖ్యానించింది. చెరువుల పరిరక్షణను అలక్ష్యం చేస్తే పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ చెరువులపై రాసిన లేఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)గా స్వీకరించిన హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు చేసిన కీలక కామెంట్లు చెరువుల ప్రాధాన్యాన్ని చెప్పకనే చెబుతున్నాయి.నిజానికి చెరువుల చరిత్ర అంతా ఇంతా కాదు. వీటి నిర్మాణం శాతవాహనుల కాలం నుంచే ఉంది. కాకతీయులు దీన్ని మరింతగా ప్రొత్సహించారు. దీంతో రామప్ప, పాకాల, లక్నవరం, ఘనపురం, బయ్యారం తదితర ప్రాచీన చెరువులు నేటికి మనుగడలో ఉన్నాయంటే వారి పుణ్యమే. కాకతీయుల సంప్రదాయాన్ని కుతుబ్‌షాహీలు, ఆసఫ్‌జాహీలు సైతం కొనసాగిస్తున్నారు. కాగా ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఆధునికకాలం. అడుగడుగునా సాంకేతికత పెరుగుతున్న సమయం. అనేక అంశాల్లో తీవ్రమైన మార్పులే చోటుచేసుకుంటున్న సందర్భం.

సాధారణంగా చెరువులు గ్రామీణ ఉపాధి, పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు నందిస్తాయనడంలో సందేహమే లేదు. గత ప్రభుత్వాలు చెరువుల నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉండటంతో ఇక్కట్లు తప్పడంలేదు. వాటి బాగోగులను పట్టించుకోక పోవడంతో ఆ ప్రభావం పలు రూపాల్లో ప్రజలపై పడుతున్నది. జీవన ప్రమాణాలు పడిపోవడానికి కారణం అవుతున్నది. చెరువుల నిర్వహణ వ్యవస్థలు సరిగ్గా లేక చెత్తచెదారం పేరుకుపోవడం, ఆక్రమణలకు గురికావడంతో అవి ధీనస్థితికి చేరాయి. ఆక్రమణకు గురికావడమే గాక భూగర్భజలాలు తగ్గిపోవడంతో పాటు సాగు, ఎద్దడి తలెత్తుతోంది. ఇది ప్రధానంగా సాధారణ గ్రామీణ ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతరులపై అధికంగా ఉంటున్నారు. ఇది ఇటు ప్రభుత్వాలు,అటు ప్రజలకు గుదిబండగా మారుతోంది. సర్కార్లు చెరువులు, జలాశయాల్లో పూడికతీత పనులు చేయకపోవడమూ ఇబ్బందులకు మూలమే. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినా ఫలితాలు సున్నానే. దీంతో గ్రామాలు కరువు నిలయాలుగా అవతారమెత్తాయి.కరువు గ్రామీణ పేదల జీవితాలను చిధ్రం చేస్తోంది. రైతుల ఆత్మహత్యలు వలసలు, విపరీతంగా జరుగుతాయి. ఇటు దేశంలోనూ, అటు గల్ఫ్ దేశాలకు కార్మికులు, కూలీలు వలస వెళ్తున్నారు. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 46,531 చెరువులున్నాయి. వీటిలో వేలాది చెరువుల ఎఫ్‌టీఎల్‌ను పాతరేసి భూబకాసురులు ఆక్రమించారు. ఆయా చోట్ల ఇండ్లు వెలుస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల రోడ్లు వేస్తున్నారు. ఎవరికివారే యమునా తీరే అన్నట్టుగా ఉంది పరిస్థితి. మిషన్ కాకతీయ పేరుతో బీఆర్ఎస్ సర్కారు హడావిడి చేసి రూ.వేల కోట్లు కుమ్మరించి కొంత పూడిక తీసినా, ప్రయోజనం అంతంతే. కార్యకర్తలకు ప్రజాధనాన్ని ఫలహారంగా బిల్లుల రూపంలో పంచి రాజకీయ లబ్ధి పొందరే తప్ప, సాధారణ పేదలకు ఒరిగిందేమీ లేదు. దీనితో భూగర్భజలాలు అధ:పాతాళానికి పడిపోయాయి. అది వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువుకు సుగమం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల్లో పగుళ్లురావడం, సీట్లు ఏర్పడడంతో గత ఏడాది సెప్టెంబరులో చినుకుల పలకరింపు ఆశించినంతగా లేకపోవడం గమనార్హం. చెరువులను చెర బట్టే అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించకపోతే తప్పిదం సర్కారుదే అవుతుంది. తాజా నిర్ణయాల మూలంగా జలాశయాల్లో పూడిక తీత వ్యవహారాన్ని చక్కబెట్టేందుకు వెళ్లారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ అధికారులు రాజస్థాన్‌లో అధ్యయనానికి వెళ్లారు. వచ్చిరాగానే తాగు, సాగునీటి వనరులను బాగుచేసి నీటిని ఒడిసిపట్టే ప్రాథమిక బాధ్యత వారితోపాటు సర్కారుది. ఈ గ్రహం మీద మాయాజాలం అంటూ ఉంటే, అది నీటిలోనే అనేది వేరేగా చెప్పాలా!

# సోమిరెడ్డివి నీతిమాలిన మాటలు

నెల్లూరు, టిడిపి నేత సోమిరెడ్డి నీతిమాలిన మాట్లాడుతున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. ఎక్కడ మద్యం దొరికినా సోమిరెడ్డి తనపై బురద చల్లుతున్నాడని ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సోమిరెడ్డి ఓటమి ఖాయమైందని.. అందుకే మాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.సోమిరెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఎలక్షన్ కమిషనర్ చేర్చిన ఎఫ్ఐఆర్‌లో మా పేరు ఉందని నిరూపించగలరా..?. గవర్నర్ పాలనలో కేసులు బుక్ అయ్యిందా.. లేక టీడీపీ వచ్చిన తర్వాత కేసు బుక్ అయ్యిందా..? చెప్పే దమ్ము నీకు ఉందా?. మద్యం దొరికిన రైస్‌మిల్ ఓనర్‌కి, నాకు సంబంధం ఉందని నిరూపిస్తావా..? అంటూ మంత్రి కాకాణి సవాల్ విసిరారు. ఓటమిని ముందుగానే అంగీకరించిన సోమిరెడ్డి నోటికొచ్చినట్లు అబద్దాలు చెబుతున్నాడు. పొదలకూరులో జరిగిన చంద్రబాబు సభకు 5 వేల మంది వచ్చారని నిరూపిస్తే నా నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా.. సోమిరెడ్డి బతుకు అంతా అవినీతిమయం.. ఓటర్లకి డబ్బులు పంచుతున్న సోమిరెడ్డిని డీస్ క్వాలి÷ చెయ్యమని సీఈసీకి ఫిర్యాదు చేశాను. సోమిరెడ్డి సంస్కారంగా బతకడం నేర్చుకోవాలి..ఎక్కడో మద్యం దొరికితే దాన్ని కూడా నాకు ఆపాదిస్తారా..?. మా ఎలక్షన్ కూడా సోమిరెడ్డే

# దుబాయ్ అందాలను చిద్రం చేసిన వర్షం

దుబాయ్, ఇటీవల యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో వర్షాలు బీభత్సం సృష్టించాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో గత 75 ఏళ్లలో అత్యధిక వర్షపాతం నమోదైంది.అత్యంత అందమైన, అభివృద్ధి చెందిన నగరమైన దుబాయ్‌లో ఇప్పుడు ఎటూ చూసినా చుట్టూ వరద నీరే కనిపిస్తుంది. కుండపోతగా కురిసిన వర్షం దుబాయ్ అందాలను చిద్రం చేసింది. 259.5 మిమీటర్లుగా నమోదైన వర్షాపాతం కారణంగా జనజీవనం, ట్రాఫిక్, వ్యాపార వాణిజ్యాలు పూర్తిగా స్తంభించిపోయాయి. యూఏఈని తిరిగి పూర్వ స్థితికి తీసుకురావడానికి ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందో సమీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. దేశవ్యాప్తంగా వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిష్కరించాలని యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 24న ఎమిరాటీ కుటుంబాల ఇళ్లను బాగు చేసేందుకు 544 మిలియన్ డాలర్లు (రూ. 4,535 కోట్లు) యూఏఈ ప్రకటించింది. ప్రధాని మహ్మద్ రషీద్ అల్-మక్తూమ్ క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించి, వరదలను ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. వరదల వల్ల సంభవించిన నష్టాన్ని ఎదుర్కోవడానికి రెండు బిలియన్ దిర్హామ్‌లను కేబినెట్ ఆమోదించింది. ప్రతి అనుభవం నుంచి నేర్చుకునే దేశం మనదని యూఏఈ ప్రభుత్వం పేర్కొంది. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు మార్గం కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుండపోత వర్షం దుబాయ్‌ని పూర్తిగా నాశనం చేసింది. రోడ్లు, చౌరస్తాలు, ఇళ్లు, దుకాణాలు, విమానాశ్రయాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలకు నలుగురు చనిపోయారు. యుఎఇకి ముందు, ఏప్రిల్ 14 న ఒమన్‌ను తుఫాను తాకింది. అక్కడ 21 మంది ప్రాణాలు కోల్పోయారు. దీని తరువాత తుఫాను యుఎఇని తాకింది. ఇక్కడ ఊహించని రీతిలో భారీ వర్షం కురిసింది.

# షర్మిల చీరకట్టుపై ఇంత నీచంగా వ్యాఖ్యలా

అమరావతి, వైఎస్ షర్మిల పసుపు చీర కట్టుకుని చంద్రబాబు ఇంటికి వెళ్లిందని పులివెందులలో వైఎస్ జగన్ చేసిన విమర్శలపై .. టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. తోడబుట్టిన చెల్లెలి పుట్టుక పైనా... మహాలక్ష్మీగా భావించే ఇంటి ఆడబిడ్డ కట్టుకున్న చీరపైనా విమర్శలు చేసేవాడు ఒక ముఖ్యమంత్రా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో స్పందించారు. ఎంత నీచం! ఇది కాదా వికృత మనస్తత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో నామినేషన్ వేసిన సమయంలో జగన్ బహిరంగభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా షర్మిలపై మండిపడ్డారు. ఆమెపై విమర్శలు చేస్తున్న సమయంలో షర్మిల పసుపు చీర కట్టుకుని చంద్రబాబు ఇంటికి వెళ్లిందని అన్నారు. తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించడానికి చంద్రబాబు ఇంటికి షర్మిల వెళ్లారు. అప్పుడు ఆమె ధరించిన చీర గురించే జగన్ కామెంట్స్ చేశారు. నారా లోకేష్ కూడా జగన్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. పులివెందుల జగన్ ప్రసంగంలో షర్మిలను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. పసుపు చీర కట్టుకుని వాళ్ల కుట్రలో భాగమైన వీళ్లా వైఎస్సార్ వారసులు అని మండిపడ్డారు. అవినాష్ ఏ తప్పు చేయలేదని తాను నమ్మాను కాబట్టే.. టికెట్ ఇచ్చానన్నారు. అవినాష్ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ మధ్య కాలంలో కొత్తగా వైఎస్సార్ వారసులమని కొందరు ప్రజల మందుకు వస్తున్నారని అది వారి కుట్రలో భాగమన్నారు. 'వైఎస్సార్ కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు? నాన్నపై కక్షతో, కుట్రతో ఆయనపై కేసులు పెట్టింది ఎవరు?. ఆ కుట్రలు చేసిన పార్టీలో చేరిన వాళ్లు.. వైఎస్సార్ వారసులా? వైఎస్‌కు వారసులు ఎవరిని చెప్పాల్సింది ప్రజలేనన్నారు. జగన్మోహన్ రెడ్డి పులివెందుల ప్రసంగం ఒక్క సారిగా హాట్ టాపిక్ గామారింది. ఓ వైపు ఇద్దరు చె÷-లలెళ్లే వైఎస్ వివేకా హత్య వెనుక అవినాష్ రెడ్డి ఉన్నారని గట్టిగా ఆరోపిస్తున్నారు. సాక్ష్యాలు చూపించి మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ వైపు వైసీపీ నేత కోర్టుకు వెళ్లడంతో మాట్లాడకుండా గ్యాగ్ ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్ పై కోర్టుకు వెళ్లారు. ఇలాంటి సమయంలో అవినాష్ రెడ్డికి సీఎం జగన్ పూర్తి మద్దతు ప్రకటించడమే కాకుండా.. షర్మిల కట్టుకున్న చీరను బట్టి ఆమె టీడీపీతో కలిసి కుట్రలు చేస్తుందన్నట్లుగా మాట్లాటటం చర్చనీయాంశమవుతోంది. వైఎస్ అవినాష్ రెడ్డి, షర్మిల మధ్య కడప లోక్ సభలో పోటీ జరుగుతోంది. తమకు న్యాయం చేయాలని షర్మిల కొంగు పట్టుకుని అడుగుతున్నారు. ఈ క్రమంలో షర్మిల చీరపై జగన్ చేసిన విమర్శలు వైరల్ అవుతున్నాయి. ఓ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నేత.. ఏ మహిళ పట్ల అలా మాట్లాడకూడదని.. సొంత చెల్లిపై అలా మాట్లాడటం ఇంకా దుర్మార్గమన్న అభిప్రాయాలు సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్నాయి.

# పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

హైదరాబాద్, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభించింది. పర్యావరణ అనుమతులను సిఫారసు చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణుల కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో విద్యుత్ ఉత్పత్తి దిశగా అధికారులు అడుగులు వేసే అవకాశం ఉంది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ (%పూా%) నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+ు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. పర్యావరణ అనుమతి కోసం తిరిగి టర్మ్ అండ్ రిఫరెన్స్ జారీ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అనుమతులు వచ్చేవరకు ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించింది. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది.

దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. ప్రతిపాదనలను పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని అనుమతులు సూచించింది.

# కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

హైదరాబాద్,రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడించారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బైక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్ లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్ కి చేయిస్తున్నట్టు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# హాట్ గురూ !

హైదరాబాద్: ఎవరన్నా జీతం తీసుకుని పనిచేస్తారు. కానీ.. ఆ ఆఫీసర్ మాత్రం జీతం తీసుకోకుండానే జీహెచ్ఎంసీలో పనిచేస్తున్నారు! అయితే.. జీతం కంటే 'గీతం' బాగా అందుతుండటం వల్లే ఇక్కడ ఇలా కొనసాగుతున్నారన్న విమర్శలు జీహెచ్ఎంసీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. డిప్యూటేషన్ మీద వచ్చి.. తన హోదాకు మించి బాధ్యతలు నిర్వహిస్తూ సర్కిల్ కార్యాలయాల్లో కింది స్థాయి సిబ్బందిపై బెదిరింపులకు దిగుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తనకు వచ్చే జీతం తీసుకోకుండా, రాకపోయినా బల్దియా కోసం కష్టపడుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తనకు తాను సాటిస్టిక్స్ ఆఫీసర్‌ను అని చెప్పుకొంటూ.. సిబ్బందిపై అజమాయిషీ చేయడంతోపాటు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నయి. విభాగం ఉన్నతాధికారి ఒకరి కనుసన్నల్లోనే ఈ వ్యవహారం నడుస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రేటర్ పరిధిలో పుట్టిన, చనిపోయిన వారి వివరాలు రికార్డు చేసి, భద్రపరిచి వాటిని సరైన టైంలో అవసరమైన విభాగాలకు అందించడంతోపాటు ధ్రువపత్రాలను కూడా ఈ విభాగం జారీ చేయాల్సి ఉంటుంది. ఏ ఏ కారణం చేత ఏ ఏ ప్రాంతాల్లో ఎంతమంది చనిపోతున్నారు? సాధారణంగా చనిపోతున్నవారు ఎంతమంది అనే వివరాలను సేకరించి, ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయిలో పనిచేసే సబ్ రిజిస్ట్రార్లు.. రిజిస్ట్రార్ నుంచి పూర్తి వివరాలను తీసుకున్న ప్రధాన కార్యాలయం వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది. ఈ వివరాల ఆధారంగా ఆయా ప్రాంతాల్లో మరణాలకు కారణాలను ప్రభుత్వం విశ్లేషించి.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టిసారిస్తుంటుంది.అయితే ఎక్కడా స్టాటిస్టికల్ అధికారులు అలాంటి పనులు జీహెచ్ఎంసీలో చేయడం లేదనే వాదన వినిపిస్తున్నది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ స్టాటస్టికల్ విభాగంలో రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న 'ఆఫీసర్'.. వాస్తవానికి జూనియర్ అసిస్టెంట్ స్థాయి కలిగి ఉన్నప్పటికీ.. జీహెచ్ఎంసీ జనన మరణ ధ్రువీకరణ విభాగంలో అంతా తానే అంటూ వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీలో చేపట్టిన ఇన్‌స్టంట్ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు జరిగి, 25 వేలకు పైగా అక్రమంగా సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. వాటిపై ఎంక్వయిరీ చేసిన అధికారులు వాటిని తొలగించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

సర్టిఫికెట్ల రికవరీ చేయడంలో విఫలం

రెండు నెలల క్రితం ఫలక్‌నుమా సర్కిల్‌లో అక్రమంగా జారీచేసిన వందకు పైగా బర్త్ సర్టిఫికెట్లను అధికారులు గుర్తించారు. ఈ అంశంపై పెద్ద దుమారం లేవడంతో అక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌ను విధుల నుంచి తొలగించి, కేసు నమోదు చేశారు. ఫలక్‌నుమా సర్కిల్ పరిధిలో జారీ అయిన అక్రమ సర్టిఫికెట్లను రికవరీ చేయడంలో మాత్రం అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. బర్త్ సర్టిఫికెట్లతో పాస్‌పోర్టులు పొందడంతో పాటు.. ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ కార్డు వంటి అనేక ధృవపత్రాలను పొందేందుకు అవకాశం ఉన్నది. ఇక డెత్ సర్టిఫికెట్లు ఆస్తుల మార్పిడికి, ఇన్సూరెన్స్ కవరేజీలకు అక్రమార్కులు ఉపయోగిస్తుంటారు. జీహెచ్ఎంసీ స్వయంగా జారీ చేసిన పత్రాలను నోటీసులు జారీ చేసి తీసుకోవచ్చు. కానీ స్టాటిస్టికల్ ఆఫీసర్‌గా చెప్పుకొంటున్న సదరు 'ఆఫీసర్' మాత్రం ఈ అంశంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇప్పుడు జీహెచ్ఎంసీలో అనుమానాలకు తావిస్తున్నది.

జీతం లేకుండానే రెండేళ్లుగా..

జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ కంటే అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్‌గా ఉన్న సదరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగికి జీతం తక్కువగా ఉందని సమాచారం. ఆ జీతం కూడా నెలనెలా తీసుకోకుండా రెండు సంవత్సరాలుగా జీహెచ్ఎంసీలో పనిచేస్తున్నట్టు తెలుస్తోంది.

హెల్త్ సెక్షన్ లో అన్నీ తానై..

ఆసుపత్రులకు బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు జీహెచ్ఎంసీ ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఇవ్వాల్సిన అనుమతులను క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే ప్రధాన కార్యాలయం నుండి క్లియర్ చేస్తున్నారు. ఇందులో చీఫ్ మెడికల్ ఆఫీసర్ తోపాటు స్టాటిస్టికల్ అధికారిగా వ్యవహరిస్తున్న 'ఆఫీసర్' కీలక పాత్ర వహిస్తున్నారు. గతంలో ఆసుపత్రులకు లాగిన్ ఐడీలు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో ఉన్న రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు పరిశీలించి రిపోర్టులు పంపితే వాటి ఆధారంగా

# ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే... బీజేపీకి గడ్డు కాలమే



న్యూఢిల్లీ : తొలి దశ ఎన్నికల పోలింగ్ సరళిని గమనిస్తే గతంలో ఉన్న స్థానాలను నిలుపుకోవడం కూడా ఆ పార్టీకి కష్టంగానే కన్పిస్తోందని అన్నారు. ఈ విషయాన్ని గ్రహించినందునే ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రచార పంథాను మార్చుకున్నారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో 'డక్కన్ హెరాల్డ్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏచూరి పలు అంశాలను ప్రస్తావించారు. అవి ఆయన మాటల్లోనే%ౌ

ఈసీలో నిస్పాక్షికత ఏది?

ఎన్నికలు స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ చేయాల్సినంత పని చేయడం లేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను చూస్తున్నార. ఆ విషయంలో కూడా ఈసీ నిస్పాక్షికంగా వ్యవహరించడం లేదు. సాక్షాత్తూ ప్రధానమంత్రి, ఇతర బీజేపీ నేతలు ఉల్లంఘనలకు పాల్పడుతుంటే ఈసీ పట్టించుకోవడం లేదు. అలాంటప్పుడు స్వేచ్ఛకు, నిస్పాక్షికతకు చోటెక్కడిది? ఓట్లను దండుకోవడానికి భావోద్వేగాలను రెచ్చగొడుతూ ప్రచారం చేస్తుంటే అనుమతిస్తున్నారు. ప్రవర్తనా నియమావళి అనేది అందరికీ ఒకేలా ఉంటుంది. ఏదో మాట్లాడారని ప్రతిపక్ష నేతను రెండు రోజుల పాటు ప్రచారం చేయకుండా నిషేధిస్తున్నారు. అదే అధికార పార్టీ సభ్యుడు అంతకంటే దారుణంగా మాట్లాడుతుంటే ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

అనుకూల పవనాలేవీ లేవు

తొలి దశ పోలింగ్ తర్వాత ప్రధాని మోడీలో నిరాశానిస్పృహలు కన్పిస్తున్నాయని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే వారు గతంలో గెలుచుకున్న స్థానాలను సైతం కోల్పోతున్నారు. మీరు సీటు గెలుస్తారా లేదా అనేది వేరే విషయం. ఓటింగ్ శాతం తగ్గడాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఓటింగ్ శాతం తగ్గడం ఎప్పుడూ అధికార పార్టీకి మంచి ఫలితాలు ఇవ్వదు. ఇక రెండో విషయం%ౌ%ఓటింగ్ శాతం తగ్గడాన్ని బట్టి ఈసారి ఎలాంటి అనుకూల పవనాలు వీయడం లేదని అర్థమవుతోంది. ప్రజలను చైతన్యపరిచే అంశం కూడా ఏదీ లేదు. ఓ గాలి అంటూ లేనప్పుడు మోడీ గెలవడం ఎప్పుడూ కష్టమే. ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే బీజేపీ ఆశించిన స్థాయిలో దాని పనితీరు కన్పించటంలేదని తేలిపోయింది. ఇప్పుడు వారి వద్ద ఉన్నది ఒకటే అస్త్రం. మతపరమైన సమీకరణ, హిందువులు-ముస్లింల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం.

ప్రజా సమస్యలను విస్మరించి

అయితే వారు ఆశించిన విధంగా మతం కార్డు పనిచేస్తుందని నేను అనుకోవడం లేదు. ఇప్పటికే ఈ వ్యూహాన్ని అతిగా, గరిష్టంగా వాడేశారు. వారు అల్లర్లను, అలాంటి ఘటనలను ప్రేరేపిస్తే అది వేరే కథ. అయితే ప్రస్తుతం మత సమీకరణ అనేది పనిచేయదు. హిందువు అయినా, ముస్లిం అయినా%ౌ%రోజువారీ జీవన గమనం గురించే ఆలోచిస్తారు. అయితే ప్రజా సమస్యలపై మోడీ మౌనం వహిస్తున్నారు. ప్రజల మనుగడకు అవసరమైన ఉపాధి, ఆహారం, అత్యవసర ప్రయోజనాల గురించి ఆయన పట్టించుకోరు. వాటికి బదులుగా మాంసం, పుక్కిటి పురాణాల గురించి మాట్లాడుతుంటారు. ముస్లిం జనాభా పెరిగితే హిందువుల ప్రయోజనాలు దెబ్బతింటాయని చెబుతారు. ముస్లిం జనాభా పెరుగుదలపై ఆయన చెబుతున్న మాటలు అర్థం లేనివి. ఇక్కడ మరో అంశం 'కోటా' కూడా ఉంది. ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలను ముస్లిం లకు ఇస్తారన్నది మోడీ వాదన. ఇది అసంబద్ధ మైనది. హిందువుల సంపదను దోచుకుం టారని, మంగళసూత్రాలను గుంజుకుంటారని అంటారు. మోడీ చేస్తున్న ఇలాంటి ప్రసంగాలు దారుణంగా, ఆగ్రహం కలిగించేలా ఉన్నాయి. ఆయనలోని నిరాశానిస్పృహలను అవి ప్రతిబింబిస్తున్నాయి.

రాష్ట్ర స్థాయిలోనే సీట్ల సర్దుబాటు

ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు రాష్ట్ర స్థాయిలోనే సాధ్యపడుతుందని నేను చెబుతూనే ఉన్నాను. జాతీయ స్థాయిలో దీనిపై కసరత్తు ఏమీ జరగలేదు. మా భాగస్వామ్య పక్షాలకు నచ్చచెప్పేందుకు కొంత సమయం పట్టింది. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో అంతా పురోగతిలోనే ఉంది. సంతృప్తికరంగా సాగుతోంది. మహారాష్ట్ర, బీహార్, తమిళనాడులో కూటములు ఏర్పడ్డాయి. ఇతర రాష్ట్రాలలో ప్రధాన పార్టీలు అవగాహనకు వచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ అవగాహన కుదుర్చుకున్నాయి కదా. రాజస్థాన్‌లో మేము ఒకే ఒక స్థానంలో పోటీ చేస్తున్నాము. అది సానుకూల సంకేతం. లేకుంటే మేము నాలుగైదు స్థానాలలో పోటీ చేసే వారం. రాష్ట్ర స్థాయిలో ఆశించిన విధంగానే ఇండియా కూటమి పార్టీలు ముందుకు సాగుతున్నాయి.

మిత్రపక్షాలకు సముచిత స్థానాలు

కొన్ని రాష్ట్రాలలో మిత్రపక్షాలు ఎక్కువ సీట్లు కోరాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఉదారంగా వ్యవహరించింది.

ఆర్జేడీ, డీఎంకే పార్టీలకు సముచితంగానే స్థానాలు దక్కాయి. మహారాష్ట్రలో అనేక పార్టీలు ఉండడం వల్ల కొంత క్లిష్టత ఏర్పడింది. కాంగ్రెస్ ప్రధాన పార్టీగా ఉన్న ఇతర రాష్ట్రాలలో భాగస్వామ్య పక్షాలకు సీట్ల కేటాయింపులో న్యాయమే జరిగింది. దీంతో పరిస్థితి మరింత మెరుగైంది.

రాహుల్ ఆరోపణలు ఆరోగ్యకరం కావు

కేరళలో రాహుల్ గాంధీ సీపీఐ (ఎం) ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం ఆరోగ్యకరమైన పరిణామం కాదు. అది ఫలితాన్ని ఇవ్వదు కూడా. గత శాసనసభ ఎన్నికలలో వారు ముఖ్యమంత్రిని 'ధోవతిలో మోడీ' అని అభివర్ణించారు. అయితే అది ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కేరళ ఎన్నికల చరిత్రలో తొలిసారిగా ఓ రాజకీయ కూటమి తిరిగి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడి నోటి నుండి అలాంటి వ్యాఖ్య రావడం దురదృష్టకరం. కేరళ ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలంటూ మోడీని కోరడం ఆయన పరిణితిలేమినే సూచిస్తోంది.

మళ్లీ బలం పుంజుకుంటాం

గత 20 సంవత్సరాలుగా ఎన్నికల్లో సీపీఐ (ఎం) బలం తగ్గుతున్న మాట వాస్తవమే. గత ఎన్నికల్లో అది కనిష్ట స్థాయికి చేరింది. ఈ ఎన్నికల నుండి మళ్లీ పూర్వ వైభవం ప్రారంభమవుతుందని నేను భావిస్తున్నాను. ఇక్కడి నుండే బలం పుంజుకోవడానికి మేము ప్రయత్నించాలి. మెరుగైన ఫలితాల కోసం ముందుకు సాగాలి.

బీజేపీ ఓటమి కోసమే

కొన్ని రాష్ట్రాలలో అవగాహన సాధ్యం కాదని మాకు ముందు నుండే తెలుసు. ఉదాహరణకు కేరళ. బీజేపీని మట్టికరిపించడానికి అక్కడ ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కృషి చేస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో కూడా అంతే. బీజేపీని ఓడించడమే లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య పోటీ సాయపడితే అది విజయవంతమవుతుంది. బెంగాల్‌లో ముక్కోణపు పోటీ జరిగితేనే బీజేపీని ఓడించగలం లేదా దానిని పరిమితం చేయగలం. ముక్కోణపు పోటీ జరగకుండా తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, వామపక్షాల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరితే ప్రభుత్వ వ్యతిరేకతను పూర్తిగా బీజేపీ తన ఖాతాలో వేసుకుంటుంది. ఫలితంగా ఆ పార్టీ బాగా ప్రయోజనం పొందుతుంది. పంజాబ్‌లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఆప్, కాంగ్రెస్ మధ్య అవగాహన కుదిరితే అకాలీదళ్ లబ్ది పొందుతుంది. అంతిమంగా అది బీజేపీకి లాభిస్తుంది. ఇదంతా ఎందుకు జరుగుతోందంటే బీజేపీని ఓడించేందుకు లేదా దాని స్థానాలను తగ్గించేందుకే.

# ఎండల తీవ్రతతో అప్రమత్తం కావాలి

విజయవాడ,వచ్చేనెల మే 1వ తేదీన ఇళ్ల వద్దనే సామాజిక పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువై వడగాల్పులు వీస్తున్నాయని అందుచేత ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ వల్ల వృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొని, మరణాలు సంభవించటం విచారకరమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విధుల్లో ఉన్న సచివాలయ, రెవిన్యూ సిబ్బందిలతో మే 1న ఇళ్ల వద్దే పెన్షన్లు పంపిణీ చేయించాలన్నారు. సిబ్బంది, నగదు కొరత అనే సాకులు చెప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుంచే తగు చర్యలు చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. కాగా ఎన్డీఏతోనే వైసీపీ కాపురమంటూ మనసులో మర్మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటపెట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. 1200 రోజులుగా విశాఖ ఉక్కు ఉద్యమం జరుగుతున్నా పట్టించుకోని జగన్‌కు ఇవాళ ఉక్కు కార్మికుల ఓట్లు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు నష్టాల్లో ఉందన్న విషయం తెలియదనటం సీఎం పదవికే అవమానమన్నారు. జగన్, చంద్రబాబు. బీజేపీ తానులో ముక్కలేనని.. వైసీపీ, టీడీపీ లలో ఎవరిని గెలిపించినా బీజేపీ కుంపటి ప్రజల నెత్తిన పెట్టడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యానించారు..విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నాయకులకు సీఎం జగన్ పెద్ద ఝలక్ ఇచ్చారు. స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కరించాలని నేతలు కోరగా, ఆయన విచిత్రమైన సమాధానం ఇచ్చారు. 'ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 230-240 కంటే ఎక్కువ సీట్లు రాకూడదని ప్రార్థన చేయండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది' అని జగన్ సెలవిచ్చారు. తద్వారా కేంద్రంలో ఎన్డీయేకే తన మద్దతు ఉంటుందనే విషయాన్ని సూటిగా చెప్పేశారు. గత ఎన్నికల సమయంలో 25 ఎంపీ సీట్లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాను సాధిస్తానని చెప్పిన జగన్, ఆ తర్వాత మాత్రం.. 'దేవుడి దయ మనకు లేదు. కేంద్రంలో బీజేపీకి మన అవసరం లేకుండా పోయింది' అని చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే పాట పాడటం గమనార్హం. తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన 'ఉక్కు' కార్మికులతో.. 'స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా?' అని చిత్రంగా ప్రశ్నించారు. వాస్తవానికి గత రెండ్రోజులుగా విశాఖ పర్యటనలో ఉన్న ఆయన, స్టీల్‌ఎ÷-లాంటు సమస్యపై గానీ, అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెపై గానీ ఎక్కడా మాట్లాడలేదు. ఎన్నికల సమయం కావడం, స్టీల్‌ఎ÷-లాంటు ఉద్యోగులు, కార్మికులు ఓట్లు కలిపి 50 వేలకుపైగా ఉండడం, ఇప్పుడు వారి సహకారం అవసరం కావడంతో వైసీపీ నాయకులు.....సీఎంతో భేటీకి ఉక్కు సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్ ఇప్పించారు. అన్ని కార్మిక సంఘాలకు చెందిన 20 మంది నాయకులు మంగళవారం ఉదయం ఎండాడలో బస వద్ద జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం పరిష్కరించదగిన సమస్యలనే వారు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదు. వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని నాయకులు కోరగా, వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు. బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెల 80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకా నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికీ సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు రూ.లక్ష కోట్ల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా....జగన్ స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయనీ, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే..ఆ విషయమే తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడడం వారు జీర్ణించుకోలేకపోయారు.

# 'కూటమి' ముసుగులో కుమ్ములాటలు

న్యూఢిల్లీ, కేంద్రం అప్రతిహతంగా కొనసాగుతున్న మోడీ నేతృత్వం లోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ముగింపు పలకాలన్న ప్రధాన లక్ష్యంతో విపక్షాల సమైక్య 'ఇండియా' కూటమిలో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. సర్దుబాటు నుంచి ప్రచారాల వరకు ఎక్కడో ఒక చోట పొరపొచ్చ సీట్లు కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల కూటమి ఒప్పందానికి విరుద్ధంగా కొన్ని పార్టీలు తమ అభ్యర్థులను నేరుగా పోటీలోకి దింపాయి. ఇప్పటికీ పశ్చిమబెంగాల్, ఢిల్లీ, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాల్లో కూటమి ఐక్యత అంతగా కనిపించడం లేదు. జాతీయ స్థాయిలో తామంతా కూటమి లోనే కలిసికట్టుగా ఉన్నామని చెబుతున్నా ఆయా రాష్ట్రాల క్షేత్రస్థాయిలో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు వ్యవహరిస్తున్నారు.ఇటీవల కేరళలోని పార్టీల మధ్యనే తీవ్ర పోటీ ఏర్పడడం చర్చనీయాంశం అవుతోంది. కేరళలో సిపిఎం నేతృత్వం లోని లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) వామపక్ష ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉంది. అయితే ఇక్కడ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీయే. జాతీయ స్థాయిలో ఈ రెండు పార్టీలు మిత్రపక్షాలు కూడా కేరళలో మాత్రం పోటీపడుతున్నాయి. ముఖ్యంగా కేరళలోని వాయినాడు నియోజకవర్గంలో పోరు తీవ్ర స్థాయిలో ఉంది. వాయినాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) మద్దతుతో పోటీలో ఉండగా, ఎల్‌డిఎఫ్ సంస్థ సిపిఐ సీనియర్ నాయకురాలు అన్నేరాజా రంగంలో ఉన్నారు.గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా సీపీఐ తరపున పిపి సునీల్ పోటీ చేశారు. బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కె. సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. రాహుల్‌కు వామపక్షాల నుంచే కాకుండా బిజెపి నుంచి కూడా పోటీ తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) అధినేత , ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ అవినీతి ఆరోపణలు చేస్తూ బహిరంగంగా విమర్శిస్తున్నారు.అవినీతి కేసులతో పినరయి విజయన్‌కు ప్రత్యక్షంగా సంబంధాలు ఏర్పడ్డాయి. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) లేదా సిబిఐ పినరయిని అరెస్ట్ చేసి ఎందుకు విచారించడం లేదని ప్రశ్నిస్తున్నారు.తిరువనంతపురం విమానాశ్రయం ద్వారా స్మగ్లింగ్ అయిన బంగారం కేసులో పినరయి విజయన్‌కు సంబంధం ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారు. ఈ స్మగ్లింగ్ కేసు నిందితుల్లో కొందరితో పినరయి విజయన్ మాజీ ప్రైవేట్ సెక్రటరీ, సీనియర్ ఐఎస్ అధికారికి సన్నిహిత సంబంధం ఉన్నట్టు అనుమానాలు ఉన్నాయి. వీటిని ఆసరా చేసుకుని పినరయిని కేసులో ఇరికించాలన్న ప్రయత్నాలు కూడా జరిగాయి. అదే విజయన్‌పై వ్యతిరేకంగా యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) లోపాలను వెతుకుతోంది. దేశం మొత్తం మీద వామపక్ష పార్టీ నేతల్లో ఎవరి మీదా అవినీతి మచ్చలేదన్నది వాస్తవం. వామపక్షాలతో పోటీ పడడం యుడిఎఫ్‌కు



అనివార్యమైనప్పటికీ, యుడిఎఫ్ మద్దతు ఇస్తున్న రాహుల్ పినరయిపై కేంద్ర దర్యాప్తు సంస్థలను అనవసరంగా ఉసి గొలుపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం, కేంద్ర దర్యాప్తు సంస్థలకు యుడిఎఫ్ అనుకూల వైఖరి చూపుతోంది. ఈ కాంగ్రెస్‌ను వామపక్షాలకు దూరం చేస్తోంది. ఇందులో చీలికకు దారి తీయవచ్చన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ దర్యాప్తులో దీనికి వ్యతిరేకంగా మొదటిసారి ఆందోళన సాగినప్పుడు కాంగ్రెస్ పార్టీయే ముందున్నప్పటికీ, తరువాత వెనక్కు తగ్గింది. ఇప్పుడు కేరళలో అదే పరిస్థితి. సీపీఐ అభ్యర్థి అన్నేరాజాపై కూడా రాహుల్‌కు మద్దతు ఇస్తున్న పార్టీలపై తీవ్ర విమర్శలు చేయడం, సీపీఐకి ఏం చేయాలో పాలుపోవడం లేదు. లక్షలకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో కొన్ని చోట్ల కూటమిలోని పార్టీల పైనే వ్యతిరేక ప్రచారం సాగించడం కాంగ్రెస్ ద్వంద్వ రాజకీయ వైఖరిని చాటుతోంది. కేరళలో వటకర నియోజక వర్గ సిపిఎం అభ్యర్థిని కెకె శైలజకు మద్దతుగా ఇటీవల ప్రచారం సాగించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కాంగ్రెస్ వైఖరిని తూర్పార బట్టారు.కెకె శైలజపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన ప్రచారం జరుగుతుండడం వెనుక కాంగ్రెస్ మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ప్రోత్సాహం ఉంటోందని సిపిఎం ఆరోపిస్తోంది. ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసింది. వాయినాడ్‌లో ఎల్‌డిఎఫ్ తరపున పోటీలో ఉన్న సిపిఐ అభ్యర్థిని అన్నేరాజాపై కూడా వ్యతిరేక ప్రచారం సాగుతోంది. ఈ వైఖరిని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా కూడా ఆక్షేపించారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను అరెస్టు చేయాలని రాహుల్ డిమాండ్ చేయడాన్ని తప్పుపట్టారు. ఇండియాకి ఇంకా ప్రధాని అభ్యర్థి ఖరారు కాలేదు. ఈ నేపథ్యంలో రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా ఇండియా కూటమి నిర్ణయించాలనుకుంటే దానికి వామపక్షాలు అంగీకారం తెల్పకపోవచ్చు.

# వారసుల వార్

హైదరాబాద్, వైఎస్.. దశాబ్ధాలుగా రాజకీయాలను ఏలిన ఆ కుటుంబంలో ఇప్పుడు వారసత్వ వార్ మొదలైంది. ఎవరు వైఎస్ఆర్ నిజమైన వారసులు? ఎవరికి ఆయన పేరు చెప్పుకుని ఓట్లు అడిగే అర్హత ఉంది? బ్రాండ్‌లాంటి వైఎస్ఆర్ పేరును వాడుకోవాడానికి ఎవరికి కాపీ రైట్స్ ఉన్నాయి? వైఎస్ఆర్ చనిపోయిన 15 ఏళ్ల తర్వాత ఇలాంటి డౌట్స్ ఎందుకొచ్చాయనే కదా మీ డౌట్. ఇది వినండి మీకే అర్థమవుతుంది.వైఎస్ఆర్ వారసులం అంటూ చాలా మంది వస్తున్నారు. మరి ఆ మహానేతకు వారసులు ఎవరు అని చెప్పాల్సింది ప్రజలు. అంటూ సీఎం వైఎస్ పులివెందుల గడ్డపై నుంచి ఇచ్చిన పిలుపు. ఇప్పుడు ఏపీ పాలిటిక్స్‌లో ఓ ప్రకంపనలనే సృష్టించిందని చెప్పాలి. నిజానికి వైఎస్ఆర్ ఎవరి మనిషి? ఎవరి వర్గం? వైఎస్ఆర్ జీవితకాలం మొత్తం కాంగ్రెస్‌లోన పనిచేశారు. సో ఆయన కాంగ్రెస్ మనిషి అనేది ఆ పార్టీ నేతల వాదన. ఆయన చనిపోయిన తర్వాత మహానేతకు అవమానం చేశారు. అనేక కేసుల్లో ఆయన పేరును కూడా చేర్చారు. కాంగ్రెస్ పార్టీ కాదు.ఆయన వైసీపీకి చెందిన వారు అనేది ఈ పార్టీ నేతల వాదన. ఇది కొన్నేల క్రితం వరకు నడిచిన పంచాయితీ ఆ తర్వాత కాంగ్రెస్ కనుమరుగైపోయింది. ఈ వివాదం కూడా సమసిపోయింది. కానీ ఎప్పుడైతే ఏపీ పాలిటిక్స్‌లో మళ్లీ షర్మిల ఎంట్రీ ఇచ్చారో అప్పుడు మొదలైంది. అసలైన వారసుల వార్. మొన్నటి వరకు పార్టీల ఉన్న వివాదం కాస్త ఇప్పుడు ఇంట్లోనే మొదలైంది. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న షర్మిల పది మాటలు మాట్లాడితే అందులో నాలుగు సార్లు వైఎస్ఆర్ పేరు వినిపిస్తోంది. తానే అసలు వారసురాలినంటూ బహిరంగంగానే చెబుతున్నారు షర్మిల.కడప గడపలో వైఎస్ షర్మిల అడుగు పెట్టినప్పటి నుంచి రెండే విషయాలు వినిపిస్తున్నాయి. ఒకటి తానే అసలు వైఎస్ఆర్ వారసురాలు అని. రెండోది చిన్నాన్న వైఎస్ వివేకా హత్య కేసు. ఆమె ఎన్నికల ప్రచారం మొత్తం ఈ రెండు అంశాల చుట్టే తిరుగుతుంది. ఇన్నాళ్ల పాటు ఈ విషయాలపై సైలెంట్‌గా ఉన్న సీఎం వైఎస్ జగన్. ఇప్పుడు అసలుకే మోసం వస్తుందనుకున్నారో లేక వైఎస్ఆర్ అసలైన వారసుడినని తానే అని ఒక్కసారైనా చెప్పాలనిపించిందో కానీ ఇప్పుడు బరస్ట్ అయ్యారు. చెల్లి, చిన్నాన్న అనే కనికరం లేకుండా తీవ్ర విమర్శలు చేశారు.శత్రువులతో చేతులు కలిపారు. వైఎస్ఆర్‌పై అనేక కుట్రలు చేసిన వారితో కలిసి నడుస్తున్నారు. టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, జనసేన సరిపోదన్నట్లూ సొంత చెల్లెల్లతో కలిసి కుట్రలు చేస్తున్నారంటూ ఫుల్ ఫైర్ అయ్యారు. ఎట్ ది సేమ్ టైమ్.. షర్మిల ప్రచారాస్త్రంగా మారిన వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై కూడా స్పందించారు జగన్.. వైఎస్ అవినాష్ ఏ తప్పు చేయలేదని నమ్మాను అందుకే టికెట్ ఇచ్చాను. చిన్న పిల్లాడైన అవినాష్‌ను కనుమరుగుచేయాలనుకోవడం దారుణం.

# పాలమూరులో త్రిముఖ పోటీలో గెలుపెవరిదో




మహబూబ్ నగర్: మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ, కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ తీవ్ర మైంది. ఎవరికి వారు తమదైన శైలి లో ప్రచారంలో దూసుకెలుతున్నారు.ప్రదానంగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణ, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, బీ ఆర్ ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.మహబూబ్ నగర్, దేవరకద్ర, మక్తల్, నారాయణ పేట, కొడంగల్, షాద్ నగర్, జడ్చర్ల నియోజకవర్గాలు ఉన్నా ఇందులో కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన ఎమ్మెల్యే లు ఉండడం.. ఈ పార్లమెంట్ నియోజకవర్గం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం ఉండడంతో ఇక్కడ ఇతర పార్టీ లకు అవకాశం ఇవ్వవద్దనే ఉద్దేశం తో కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ ఎన్నికను సీరియస్ గా తీసుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందితే సీఎం రేవంత్ రెడ్డి పై ప్రభావం చూపుతుందని, ఇది దృష్టిలో పెట్టుకున్న ఎమ్మెల్యే లు పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇప్పటికీ ఈ పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడుసార్లు పర్యటించి ప్రచారం చేశారు. కొడంగల్, మహబూబ్ నగర్ లో మూడుసార్లు,నారాయణ పేట లో ఒకసారి పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేశారు. పార్టీ అభ్యర్థి ని అధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే ను ఆదేశించారు. ముదిరాజ్ ల ను ఆకట్టుకునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాలు వస్తే మంత్రి పదవి ఇస్తానని పాలమూరు నుంచే ప్రకటించారు. ఆగస్టు 15 లోగా రూ.రెండు లక్షలు రైతు రుణమాఫి చేస్తా నని ఈ గడ్డ నుంచే హామీ ఇచ్చారు.రాష్ట్రం లో అత్యధిక స్థానాలు గెలిచి కాంగ్రెస్ పార్టీ మరింత పట్టు సాధించేందుకు రేవంత్ రెడ్డి పాలమూరు నుంచే కొత్త హామీలు ఇస్తున్నారు. సొంత జిల్లా లో ఇమేజ్ డ్యామేజి కాకుండా పార్టీ అభ్యర్థి ని గెలిపించేందుకు పాలమూరు ప్రచారం లో వరాలు కురిపించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి కూడా ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇదివరకే న్యాయ యాత్ర చేసి ప్రజల తో మమేకమయ్యారు. పార్టీ శ్రేణులను కలుపుకుని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ఇప్పటికీ ఉప ముఖ్య మంత్రి, భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ నేతలు గెలుపును ఛాలెంజ్ గా తీసుకున్నారు.

అరుణమ్మ ఒంటరి పోరాటం

మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఒంటరి పోరాటం చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గం లో ఇప్పటి వరకు బీజేపీ కేంద్ర నాయకులు అరుణ కు మద్దతుగా ప్రచారం చేయలేదు. ఒక్క సారి మాత్రమే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వచ్చి ప్రచారం చేసి వెళ్లారు. అరుణ నామినేషన్ వేసిన సందర్భంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ హాజరై ప్రచారం నిర్వహించారు. బీజేపీ జిల్లా క్యాడర్ తో కలిసి ఆమె ప్రచారం చేస్తూ విజయానికి బాటలు వేసుకుంటున్నారు.అరుణమ్మ కు బీజేపీ నుంచి టికెట్ ప్రకటించిన వెంటనే పార్టీ లో ఉన్న నేతలు ఒక్కొక్కరుగా పార్టీ ని వదిలివెళ్లారు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి బీజేపీ టికెట్ ఆశించి భంగపడ్డారు.పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గా పదవి చేపట్టారు. ఆయన తో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలమూరు స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేసిన జితేందర్ రెడ్డి తనయుడు మిథున్ రెడ్డి కూడా కాంగ్రెస్ లో చేరారు. మక్తల్ నియోజకవర్గం నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గా పోటీ చేసి ఓటమి చెందిన జలంధర్ రెడ్డి కూడా బీజేపీ ని వీడారు. వీరి వెంట కొంత క్యాడర్ వెళ్లినా డీకే అరుణ మాత్రం అధైర్య పడకుండా గెలుపే ధ్యేయంగా ప్రచారం చేస్తున్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో మాత్రమే ప్రధాని నరేంద్ర మోదీ ప్రచారం చేశారు.

పార్టీ క్యాడర్ ను నమ్ముకున్న మన్నె శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి కి రోజు రోజు కు మద్దతు పెరుగుతోంది. పార్టీ నుంచి టికెట్ ఆలస్యం గా రావడం తో ముందుగా ప్రచారం చేసే అవకాశం రాలేదు. పార్టీ టికెట్ ప్రకటించిన తరువాత ప్రచారం లో దూసుకుపోతున్నారు. ఇప్పటికీ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ సన్నాహక సమావేశలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో నేనున్నా అంటూ భరోసా కల్పించారు.మన్నె శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి మద్దతుగా నిలిచి ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిందనీ అంశాలతో బీ ఆర్ ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి వరకు బీ ఆర్ ఎస్ రాష్ట్ర నేతలు ప్రచారం లో పాల్గొన లేదు. శుక్రవారం ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాలమూరు లో మన్నె శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా పోరుబాట కార్యక్రమం లో భాగంగా బస్సు యాత్ర నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం వరకు ఈ నియోజకవర్గం లో ఈ యాత్ర కొనసాగుతుంది.అనంతరం నాగర్ కర్నూల్ లో కెసిఆర్ బస్సు యాత్ర కొనసాగుతుంది. కెసిఆర్ బస్సు యాత్ర తో పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం లో పార్టీ కి బలం చేకూరే అవకాశం ఉంది.ఏది ఏమైనా ఈ పార్లమెంట్ నియోజకవర్గం లో ముగ్గురు హేమాహేమీల మధ్య పోటీ రసవత్తరంగా జరగబోతోంది. ఎవరికి వారు మేమే గెలుస్తామనే ధీమా లో ఉ న్నారు. త్రిముఖ పోటీలో గెలుపేవరిదో కొద్ది రోజులు ఆగాల్సిందే.

# అభివృద్ధికి అడుగులు పడేలా చేస్తా

విజయవాడ, విజయవాడ గరంలోని ఇరుకు రోడ్లు, డ్రైనేజీ, సమస్యలు పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన బాధ్యతను తీసుకుని చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా హామీ ఇచ్చారు.డ్రైనేజీ, కరెంటు సిస్టం లు ఇక్కడ అధ్వాన్నంగా ఉన్నాయి. పేదలు మరింత పేదలుగానే మారిపోతున్నారు. సంపదను సృష్టించి, ఆదాయం పెంచే మార్గాలు వీరికి పాలకులు చూపలేదు. ప్రభుత్వాలు సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి అవకాశాలు చూపాలి. ఈ ఐదేళ్లల్లో ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సంక్షేమం పేరుతో ఆదాయ మార్గాలను కూడా దెబ్బ తీసిందన్నారు. వన్ టౌన్ 55వ డివిజన్‌లో కూటమి పార్టీల బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనాను కలిసి మహిళలు తమ సమస్యలను ఏకరుపెట్టారు. ముస్లింకు రిజర్వేషన్ విషయంలో జరుగుతున్న ప్రచారంపై కూడా క్లారిటీ ఇచ్చారు. ముస్లింలు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొన్ని పార్టీలు ఓటమి భయంతో ముస్లింలను బీజేపీకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారన్న సుజనా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. 55వ డివిజన్ కంసాలి పేట ప్రాంతాల్లో నేడు పర్యటించాను. ప్రజలందరూ నాకు బ్రహ్మ రథం పడుతున్నారు. ఇక్కడ ఎక్కువ మంది పేదలుగానే మిగిలిపోయారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వ నాశనం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించి ఇంటికి పంపాలి. ఇప్పటికే ఇరవై యేళ్లు రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లారు. ఎన్డీఏ కూటమి వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వం వల్ల అవకాశాలు కోసం పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లిపోయారని తెలిపారు.ముస్లింలు కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. వారికి మోడీ హయాంలో భద్రత పెరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శం గా నిలపెడతామన్నారు. ఈ నియోజక వర్గంలో పేదలు ఎక్కువమంది ఉన్నారని..



వారి ఆర్ధిక ప్రయోజనాలు పెంచి, జీవన ప్రమాణాలు పెంచుతామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ముస్లింలకు అండగా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. గత పాలకుల్లా తాను మాటలు చెప్పే వ్యక్తిని కానన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఎంత చేస్తామో ముందు ముందు చూస్తారన్నారు. కమలం, సైకిల్ గుర్తులకే ఓటు వేయాలని... ఫలితాలు చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పని చేసిన తన అనుభవం ఈ నియోజకవర్గ ప్రజల కోసం ఉ పయోగిస్తానన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కూడా ఈ నియోజకవర్గానికి తీసుకు వస్తానన్నారు. త్వరలోనే ఆయన వస్తారని... ఈ నియోజకవర్గానికి మహర్దశ పడుతుందని చెప్పుకొచ్చారు. కులాలు, మతాలు కాదు మానవత్వంతో పని చేయడమే తనకు తెలుసన్నారు. ప్రత్యర్థి పార్టీల తనపై నిందలు వేయడం సహజమన్నారు. చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. దిగజారి మాట్లాడే వ్యక్తుల గురించి స్పందించనని సుజనా చౌదరి పేర్కొన్నారు.

# రేవంత్‌కు పాలన చేతగావడం లేదు



హైదరాబాద్, సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పదేండ్ల ఎన్డీయే పాలనపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకత

హైదరాబాద్, రెండు నెలల కిందట ఫిబ్రవరి 5న పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయే కూటమికి 400 సీట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. గత 77 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒకే ఒక్కసారి 414 సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. అదీ 1984లో ఇందిరాగాంధీ హత్య తరువాత దేశవ్యాప్తంగా వచ్చిన సానుభూతి ఓట్లతో మాత్రమే. బీజేపీ 2014లో 428 స్థానాల్లో పోటీ చేసి 282 సీట్లు గెలుచుకుంది. ఇక 2019లో 436 సీట్లలో పోటీ చేసి 303 సీట్లు వచ్చాయి. ఆ కోరికనే 370 సీట్లు గెలవడం సాధ్యమని మోదీ భావించి ఉండవచ్చు. కానీ ప్రస్తుతం ఎన్నికల వేడి పుంజుకున్న నేపథ్యంలో బీజేపీ గెలుచుకోబోయే సీట్లపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

కొత్తగా కలిసొచ్చే అంశాలు సున్నా

గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుచుకున్న 303 ఎంపీలు రాజీనామాలు, ఉప ఎన్నికలు వంటి కారణాలతో 14 స్థానాలను బీజేపీ కోల్పోయింది. దీంతో ప్రస్తుతం అధికార పార్టీకి లోక్‌సభలో 289 మంది సభ్యులు ఉన్నారు. పార్టీ విజయంపై మోదీ ఆత్మవిశ్వాసం నిజం కావాలంటే ప్రస్తుతమున్న ప్రతి కోసం నిలుపుకోవడం, గత ఐదేండ్లలో కోల్పోయిన 14 సీట్లను తిరిగి గెలుచుకోవడంతోపాటు అదనంగా మరో 67 సీట్లు తెచ్చుకోవాలి. ప్రస్తుత ఎన్నికల్లో ఆ సీట్ల మళ్లీ బీజేపీ పొందగలదా అంటే ప్రశ్నార్థకమే. ఈ సారి కొత్తగా బీజేపీకీ కలిసి వచ్చే అంశాలు గానీ, ప్రాంతాలు గానీ ఏమీలేవు. ఈ ఐదేండ్లలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేరువ కాకపోగా అధికంగా వ్యతిరేకతను మూటగట్టుకుంది.

రెండో విడతలో అన్నీ ప్రజావ్యతిరేక నిర్ణయాలే

రెండో విడత అధికారం చేపట్టిన బీజేపీ ఆ తర్వాత తీసుకున్నవన్నీ ప్రజావ్యతిరేక నిర్ణయాలే. పెట్రోల్, గ్యాస్ ధరల రెట్టింపు, నిత్యావసర ధరల పెంపు, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, నూతన వ్యవసాయ చట్టాలు, పెరిగిన రైతుల ఆత్మహత్యలు, తీవ్ర ద్రవ్యోల్బణం అంశాలు దేశ ప్రజల అల్లకల్లోలం చేసి, తీవ్ర వేదనలోకి నెట్టివేశాయి. ఆ కారణంగా బీజేపీ ప్రాబల్యమున్నట్లుగానే ఆ పార్టీకి 2019 ఎన్నికలనాటి విజయం అసాధ్యమని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఆయా సంస్థలలో మళ్లీ 2019 ఎన్నికల్లో మాదిరి 249 సీట్లు గెలిచినా కూడా 370 స్థానాలు పొందాలంటే మిగతా భారతావనిలో 213 స్థానాల నుంచి 121 సీట్లు గెలవాలి. ఆ 213 స్థానాల్లో గతంలో 54 సీట్లు మాత్రమే గెలుచుకున్న బీజేపీకి ఇది ఎంతవరకు సాధ్యమో చూద్దాం.



ప్రాంతీయ పార్టీలదే హవా

బీజేపీకి బలం లేని అవకాశాల్లో విజయం సాధించే సీట్లు పెద్దగా పెరిగే లేవు. ఈ ప్రాంతాల్లో ప్రాంతీయ పార్టీలకు ప్రజల్లో మంచి బలం ఉంది. అలాగే స్థానిక సమస్యలపై బీజేపీకి సరైన అవగాహన లేని కారణంగా జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత ఉంది.

ఉదాహరణకు జాతీయ స్థాయిలో నీట్ పరీక్ష నిర్వహణను అనేక నిజాలు వ్యతిరేకిస్తున్నాయి. పదేండ్ల బీజేపీ పాలనలో నిత్యావసర ధరలు పెరగడం, పెట్రో, గ్యాస్ ధరలు రెట్టింపవడం, ధనవంతులే మరింత అభివృద్ధి చెందడం ప్రజల్లో వ్యతిరేకతను పెంచాయి. నిరుద్యోగం పెరిగి యువతలో వ్యతిరేకత పెల్లుబుకింది. రైతు వ్యతిరేక చట్టాలు, గిట్టుబాటు ధరకు హామీ లేకపోవడం వంటి సమస్యలతో రైతుల్లో ఆత్మహత్యలు పెరిగాయి.ఈ అంశాలను పరిశీలించిన మీదట బీజేపీకి గట్టి పట్టున్న జాబితాలోని 330 స్థానాలకు గాను 220 సీట్లు గెలుచుకుంటే గొప్పేనని, అలాగే బీజేపీకి అంత బలం లేని స్థానాల్లో 213 స్థానాలకు గాను ఈసారి 30 సీట్లు గెలుచుకోవచ్చని అంచనా వేస్తున్నారు. బీజేపీ పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, ప్రాంతీయ పార్టీలపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకం కారణంగా బీజేపీకి ఈ సారి ఎన్నికల్లో మొత్తం మీద 250 మంది కంటే ఎక్కువగా గెలుచుకునే అవకాశం లేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆ కారణంగానే సందిగ్ధతతో కొట్టుమిట్టాడుతున్న బీజేపీ మైండ్‌గేమ్‌కు తెరతీసిందని, అందులో భాగంగానే 370 స్థానాల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని ప్రచారం మొదలు పెట్టిందని పరిశీలకులు ఉన్నారు. చిన్నా చితకా పార్టీలతో పొత్తులు కుదుర్చుకోవడానికి కూడా ఇదే కారణమని వారు స్పష్టం చేస్తున్నారు.

# కూటమి కొత్త పోకడ ...బాబు సరికొత్త ఎత్తుగడ



విజయవాడ :ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి విజయం ఖాయమని అంచనాల మీద అంచనాలు ఉరుకులు పరుగులు పెడుతుంటే%౫% క్షేత్ర స్థాయిలో మందగమనం వెక్కిరిస్తోంది. నిజానికి ఏపీలో బీజేపీ ఉనికే అంతమాత్రమే. కేడర్ కూడా అతి స్వల్పమే. దగ్గుబాటి పురందేశ్వరీ నాయకత్వంతో కాస్త ప్రచారం పెరిగిందే గానీ.. పోల్ మేనేజిమెంట్‌లో పూర్తిగా టీడీపీపైనే ఆధారపడక తప్పలేదు. ఇక్కడే తెలుగుతమ్ముళ్లు కాషాయ పార్టీతో జత కలవలేక.. ముందుకు వెళ్లలేక చతికిలపడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఆరు లోక్‌సభ స్థానాల్లో ఎన్ని గెలుస్తారో అంచనా లేదు. 10 అసెంబ్లీ స్థానాల్లోనూ ఇదే స్థితి. టీడీపీ నాయకుల్నే.. అటు జనసేన కండువాతో, ఇటు బీజేపీ కండువాతో బరిలోకి దించటంతో.. క్షేత్రస్థాయిలో ఇరుకున పడినట్టు తెలుస్తోంది. రాయలసీమ జిల్లాల్లో తమ వెంట రావొద్దని పసుపు సైనికులు కమల దండుకు నమస్కారం చేస్తున్నాయి. జమ్మల మడుగు, బద్వేలు, ధర్మపురి నియోజకవర్గాల్లో ఆయాచితంగా తమ సీట్లు కొట్టేశారని టీడీపీ శ్రేణులు గొల్లు మంటుంటే.. కోస్తాలో ఏకంగా బీజేపీలోకి పంపించటంతో అనపర్తిలో టీడీపీ కేడర్ చిన్నబోయింది. తమ నాయకుడు బీజేపీలోకి చేరటాన్ని తట్టుకోలేక పోతున్నారు. పవన్ కళ్యాణ్ త్యాగంతో భీమవరం సీటును టీడీపీ భుజాన జనసేన కండువ కప్పటంతో.. జనసేనలోనూ పైకి కనిపించని అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా అభ్యర్థుల ఎంపికలో కూటమి సరికొత్త పోకడ, ఎత్తుగడ ఏ ఫలితానికి దారి తీస్తుందో? వేచి చూడాల్సిందే.

అనపర్తిలో రామ రామ !

అనపర్తి సీటును బీజేపీకి త్యాగం చేయటం ఒక ఎత్తు కాగా.. టీడీపీ నేతను కమలనాథుడిగా మార్చటం మరోక ఎత్తుగడ. టీడీపీ అధినేత చంద్రబాబు వ్యూహం, ప్రతివ్యూహం ఎంత వరకూ ఫలిస్తుందో అర్థం కాని స్థితి. అనపర్తిలో 2014లో నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి టీడీపీ అభ్యర్థిగా 1,373 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో సీన్ మారిపోయింది. వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి 55,207 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి రేలంగి నాగేశ్వరరావు 11,769 ఓట్లు చీల్చటంతో రామకృష్ణా రెడ్డికి 55,564 ఓట్లే లభించాయి.

సూర్యనారాయణ రెడ్డికి 1,11,771 ఓట్లు వచ్చాయి. ఈ సీటును బీజేపీ అడిగింది. ఇక బీజేపీ అభ్యర్థి హరినారాయణ రెడ్డికి కేవలం 627 ఓట్లు వచ్చాయి. నోటాకు 2114 ఓట్లు వచ్చాయి. అంటే బీజేపీ కంటే మూడు రెట్ల ఓట్లు నోటాకు పడ్డాయి. ఇలాంటి స్థానంలో టీడీపీ అభ్యర్థి మళ్లీ గెలుస్తాడో లేదో? అనే అనుమానంతోనే ..ఈ సీటును బీజేపీకి అప్పగించారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పుడు రామకృష్ణారెడ్డిని బీజేపీకి సాగనంపటం వెనుక రాజకీయ ఎత్తుగడ ఎవ్వరికీ అర్థం కావటం లేదు. తెలుగుదేశం కార్యకర్తలు సైకిల్ గుర్తుకు కాకుండా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తారా? ఇంతకీ ఓటు బదిలీ జరుగుతుందా? లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ స్థితిలోనే రామకృష్ణా రెడ్డి పోటీ చేయాలా? వద్దా అనే మీమాంశలో పడ్డారని ప్రచారం జరుగుతోంది.

భీమవరంలో..త్యాగం ఫలించేనా?

ఓడిన చోటే గెలవాలనే ధ్యేయంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భీమవరంలోనే పోటీ చేస్తారని అందరూ భావించారు. అక్కడ తెలుగుదేశం నాయకుడు పులపర్తి రామాంజనేయులు త్యాగం చేయక తప్పదని భావిస్తే.. ఇక్కడ త్యాగం ఎదురు తిరిగింది. పవన్ కళ్యాణ్ పిఠాపురం వైపు ఎక్కువ మక్కువ చూపించారు. అంతే రామాంజనేయులును జనసేన శిబిరానికి టీడీపీ అధిష్టానం సాగనంపింది. ఇక్కడ డీడీపీ శ్రేణుల్లోనూ కాస్త మనస్థాపం తప్పలేదు. జనసేనలోనూ తమ నాయకుడిని కోల్పోయామనే వ్యథ తప్పలేదు. ఐతే, 2019 ఎన్నికల్లో గ్రంధి శ్రీనివాస్ 8 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కు 62 వేల ఓట్లు, రామాంజనేయులుకు 54 వేల ఓట్లు పడ్డాయి. పవన్ కళ్యాణ్ ఇమేజీతోనే 62 వేల ఓట్లు రాగా.. ఈ సారి ఆయనకు బదులుగా అంత ఇమేజీ రామాంజనేయులుకు దక్కుతుందా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అబద్దాలు...

విశాఖపట్నం,మంత్రి పదవుల్లో ఉన్నవాళ్లు చాలా జాగ్రత్తగా మాట్లాడాలని, మాట్లాడే ప్రతీ మాటకు నిబద్ధత ఉండాలని ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏపీ పరిస్థితులపై కేంద్ర మంత్రి పియూష్ గోయాల్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం మీడియా ముఖంగా మంత్రి బొత్స ఖండించారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సరికాదని, పియూష్ గోయల్ ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విద్యాశాఖపై వస్తున్న కథనాలు నిరూపించాలి. నిజం లేదు గనుకే తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు అని బొత్స కౌంటర్ ఇచ్చారు. కొన్ని పత్రికలు దురుద్దేశంతో తప్పుడు కథనాలు రాసి ప్రజలను నమ్మించాలని చూస్తున్నాయి. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయి. రాష్ట్రంలో ఏ ఒక్క అధ్యాపకుడు అయినా విద్యాశాఖ మంత్రిగా ఉన్న నాపై వేలు ఎత్తి చూపించగలరా?. అసలు విద్యాశాఖలో అవినీతి జరిగిందని చెప్పగలరా అని నిలదీశారు. పియుష్ గోయల్ గురివింద గింజలా మాట్లాడుతున్నారు. 2014లో ఏపీలో ఓ దద్దమ్మ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు కూటమిలో వీరంతా ఉన్నారు. అప్పుడు రైల్వే మంత్రిగా ఉండి పియుష్ గోయల్ ఎందుకు రైల్వే జోన్ ఇవ్వలేదు?. రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అడ్డంకులు అన్నీ తొలగించి రైల్వే జోన్ కోసం భూములు అప్పగించాం అని మంత్రి బొత్స గుర్తుచేశారు. 2014-19 మధ్య కేంద్రంలో ఉంది సింగిల్ ఇంజిన్ ప్రభుత్వమా?.. మధ్యలో ఒక ఇంజిన్ పని చేసిందా?



మరో ఇంజిన్ రిపేర్ అయ్యిందా? అని మంత్రి బొత్స ఎద్దేశా చేశారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఎలక్టోరల్ బాండ్స్ లో అతి పెద్ద అవినీతి జరిగింది బీజేపీ హయాంలోనే. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ పని చేస్తుంది. మేలు జరిగే ప్రతీ అంశానికి మద్దతు ఇస్తాం. ఏది చేసినా రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికగా జరిగే కేటాయింపు. దళితుల రిజర్వేషన్లు తగ్గించాలని చూస్తే బీజేపీ మట్టి కొట్టుకుపోతుందన్నారు. కేంద్రంలో మాపై ఆధారపడే పార్టీ రావాలని కోరుకుంటున్నాం. అలా వస్తే రాష్ట్రానికి రావాల్సిన ఇంకా కొన్ని ప్రయోజనాలు కోసం మాట్లాడవచ్చు. అది మా స్వార్థం. ప్రస్తుతం మనం అడిగితే పనులు అయ్యే పరిస్థితి కేంద్రంలో

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com